# Awareness about vaccines at AIIMS Bibinagar

epaper.eenadu.net



నాటక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## టీకాల ప్రాధాన్యంపై అవగాహన

బీబీనగర్, న్యూస్‌టుడే: స్వస్థ్‌నారీ సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా బీబీనగర్ ఎయిమ్స్‌లో కమ్యూనిటీ మెడిసిన్, ఫ్యామిలీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో టీకాల ప్రాధాన్యంపై గురువారం అవగాహన కల్పించారు. రోగనిరోధకతపై మెడికల్ ఇంటర్నల్స్ ధనలక్ష్మీ, సాధ్విక్ కుమార్, భరద్వాజ్, ఫాతిమా, ఇలీన్ షాజీ నాటక ప్రదర్శన ద్వారా వివరించారు. పిల్లలకు సకాలంలో టీకాలు వేయడం ద్వారా ప్రాణాలను ఎలా కాపాడుతాయో అవగాహన కల్పించారు. రోగులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని ఎయిమ్స్ డైరెక్టర్ శాంతాసింగ్ అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా, సీఎంఎఫ్ఎం విభాగాధిపతి డాక్టర్ నీరజ్ అగర్వాల్, పిడియాట్రిక్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ అహ్మద్ పాల్గొన్నారు.

Date : 26/09/2025 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 01

# రోగనిరోధక టీకాలపై అవగాహన



**అవగాహన కల్పిస్తున్న ఎయిమ్స్ వైద్యులు**

**బీబీనగర్:** స్వస్థనారీ స్వశక్త్ పరివార్ అభియాన్ భాగంగా గురువారం బీబీనగర్ ఎయిమ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రోగనిరోధ టీకాలపై రోగులకు అవగాహన కల్పించారు. టీకాలు ప్రాణాలు ఎలా కాపాడుతాయో నాటక ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ అభిషేక్ ఆరోరా, వైద్యులు నీరజ్ అగర్వాల్, సయ్యద్ అహ్మద్ జాకి, జ్యోతి, రుచిశుక్లా తదితరులు పాల్గొన్నారు.